టీ-మీడియా
సామాజిక ప్రజల పక్షం...
టీమీడియా వెబ్‌సైట్, ఈ పేపర్, యాప్‌లలో పనిచేయడానికి, తెలుగు రాష్ట్రాలలో బిజినెస్ ప్రతినిధులు కావలెను. ఆసక్తి కలవారు 8919710365 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా వివరాలు పంపండి.

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 92
సంచిక : 212
పేజీలు : 4
గురువారం, ఏప్రిల్ 16, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



## రోడ్డు ప్రమాదంలో జావిద్ మృతి

**-కన్నీటిపర్వంతమైన కాంగ్రెస్ టీమ్..**

**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భట్టి, పొంగులేటి, తుమ్మల**


టీ మీడియా, ఏప్రిల్ 15,ఖమ్మం: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర కమిటీ మాజీ అధ్యక్షుడు, పిసిసి సభ్యులు మొహమ్మద్ జావిద్ బుధవారం సూర్యాపేట జిల్లా పిల్లల మర్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలు మృతి చెందారు. తన కారులో హైదరాబాద్ కు వెళ్తున్న జావీద్ డివైడర్ను ఢీ కొట్టి రోడ్డు కిందికి దూసుకెల్లడంతో కారు నుజ్జునుజ్జు అయ్యింది. కారులో డ్రైవింగ్ స్థానంలో ఉన్న జావీద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సూర్యాపేట జిల్లా పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు.

**శోకసంద్రంలో జిల్లా కాంగ్రెస్..**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పదేళ్లపాటు ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసిన మహమ్మద్ జావిద్ అకాల మరణంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్

మిగతా 3లో

# మార్క్‌ఫెడ్ ఎఫెక్ట్.. మార్కెట్లు బంద్







### కొత్త ధాన్యం రాక.. మిల్లుల వద్ద కొనుగోల్లు

**టీ మీడియా, ఏప్రిల్ 15 , మహబూబాబాద్:** కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది అన్న చందంగా రైతుల పరిస్థితి మారింది. రైతులు పండించిన మొక్కజొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇందులో భాగంగా మహబూబాబాద్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్లలో కొనుగోలు కేంద్రాలను పక్షం రోజుల క్రితం ప్రారంభించారు.మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్ల పరిధిలో మరెక్కడ కూడా మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో రైతులంతా వేల కొలది బస్తాల మక్కలను విక్రయానికి తేవడంతో మార్కెట్ యార్డులు పూర్తిగా మక్కలతో నిండిపోయాయి. దీనితో ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు ఆయా మార్కెట్లలో ఆటంకంగా మారింది. ఎకరాల యార్డులు పూర్తిగా మార్క్ఫెడ్ సంస్థ ద్వారా విక్రయించడానికి రైతులు తెచ్చిన మక్కలతో నిండిపోవడం వల్ల మిర్చి, పత్తి, పసుపు, అపరాలు, ధాన్యం విక్రయానికి స్థలం లేకుండా పోయింది.అలాగే యార్డుల్లోని అన్ని షెడ్లు మక్కల తోనే నిండిపోయాయి. పూర్తిగా యార్డు మార్క్ ఫెడ్ సంస్థ కొనుగోలు చేసిన, కొనుగోలు చేయాల్సిన మక్కలతో నిండిపోవడంతో ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళను మార్కెట్లోకి అనుమతించే పరిస్థితి లేక, ఆయా మార్కెట్లకు ఐదు రోజులపాటు బంద్ ప్రకటించారు.యార్డులో ఉన్న పత్తి, మిర్చి, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు ప్రత్యేకంగా కేటాయించిన షెడ్లతోపాటు ఓపెన్ యార్డు లో సైతం మార్క్ ఫెడ్ సంస్థ కొనుగోలు చేసిన మక్కలు ఉన్నాయని, కొనుగోళ్లు పూర్తి చేసి, కాంటాలు పెట్టిన మక్కలు వేల బస్తాలకు పైగా నిల్వ ఉండగా, కొనుగోలు చేయాల్సినవి కూడా వేల బస్తాలు ఉన్నాయి.ఇవన్నీ క్లియర్ చేస్తే తప్ప మార్కెట్లను ఓపెన్ చేసే పరిస్థితి లేదు. మార్కెట్లో ప్రస్తుతం మార్క్ ఫెడ్ నిర్వహణలో కూడా నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక కేసముద్రం మార్కెట్లో రైతులు తరచుగా ఆందోళనలు నిర్వహిస్తుండడంతో ఏకంగా మార్కెట్లోనే పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ఎస్ ఐ క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కార్యదర్శి అమరలింగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న 40 వేల బస్తాల కొనుగోళ్ల పూర్తి చేయడానికి వారంతా రేయింబవళ్లు కష్టపడుతున్నారు.

**కొత్త ధాన్యం రాక.. మిల్లుల వద్ద కొనుగోల్లు**

యాసంగి సీజన్లో పండించిన ధాన్యం విక్రయించడానికి రైతులు మార్కెట్లకు తెస్తున్నారు. ఈ క్రమంలో సెలవులు, మార్క్ఫెడ్ కొనుగోళ్ల స్తంభన వల్ల మిల్లర్లు, ట్రేడింగ్ కంపెనీల వద్ద ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రస్తుతం మార్కెట్లు బందు చేయడం వల్ల మక్కజొన్నలను సైతం ప్రైవేట్ ట్రేడర్లకు తక్కువ ధరకు విక్రయిస్తూ 'మద్దతు' ధర కోల్పోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రత్యక్ష పద్ధతిలో వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తూ రైతులకు మేలు చేసే విధంగా కేసముద్రం, మహబూబాబాద్ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొందాయి.ఈ మార్కెట్లలో రైతులు పండించే ప్రతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మార్క్ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ఇతర వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి ఆటంకంగా మారింది. ఇకముందు అధికారులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను మార్కెట్లలో ఏర్పాటు చేయకుండా ఇతర ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అవసరం ఉంది.

# పేదలకు కార్పొరేట్ స్థాయి చికిత్సే లక్ష్యం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**టి మీడియా, ఏప్రిల్ 15, సత్తుపల్లి :**నియోజకవర్గం బుధవారం ఒక చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఒకేరోజు మూడు ప్రభుత్వ ఆస్పత్రులను ప్రారంభించారు. రూ. 34 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన 100 పడకల వైద్య విధాన పరిషత్ ఏరియా ఆస్పత్రితో పాటు కల్లూరు (50 పడకలు), పెనుబల్లి (30 పడకలు) ఆస్పత్రులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలిసి ప్రజలకు అంకితం చేశారు.

**పేదలకు అండగా ఆరోగ్యశ్రీ**

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని నమ్మి తమ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. "గత పాలకులు కాగితాలకే పరిమితం చేసిన భవనాలను, అసంపూర్తి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశాం. ధనికులకు అందే వైద్యం పేదవాడికి కూడా ఉచితంగా అందాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష. అందుకే బాధ్యతలు చేపట్టిన 48 గంటల్లోనే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం" అని ఆయన వివరించారు.

**విద్యా రంగంలో కీలక మార్పులు**

మంత్రి పొంగులేటి విద్యా రంగానికి సంబంధించి పలు కీలక ప్రకటనలు చేశారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు' విద్యా వ్యవస్థలో సరికొత్త మార్పులు తెస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## ఎక్సైజ్ కోర్టు కానిస్టేబుల్ కు ఘనంగా వీడ్కోలు

**టీ మీడియా, ఏప్రిల్ 15 , దమ్మపేట:** గత తొమ్మిది సంవత్సరాలుగా ఎక్సైజ్ కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న భీమ్ జీ ఖమ్మం జిల్లా కోర్టుకు బదిలీ కావడంతో దమ్మపేట బార్ అసోసియేషన్ భీమ్ జీ ని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గొంది మురళీమోహన్ మాట్లాడుతూ భీమ్ జీ సుదీర్ఘ కాలంగా అశ్వారావుపేట ఎక్సైజ్ స్టేషన్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్నారనే నెపంతో ఎస్ఐ దాడి...

**-పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా**

**టీ మీడియా, ఏప్రిల్ 15 , దమ్మపేట:** దురదపాడులో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పేకాట స్టావరం పై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసే క్రమంలో ఎస్ ఐ కొట్టారని వారి కుటుంబ సభ్యులు సుమారు 100 మంది పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోలు బాటిళ్లతో ఎస్ ఐ ను సస్పెండ్ చేయాలని ధర్నా నిర్వహించారు. పేకాట ఆడుతున్నవారినే కాకుండా రోడ్డుపై వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి వస్తున్న తమను అన్యాయంగా కొట్టి పోలీస్ స్టేషన్ కు తరలించారని, తనకు ఈ మధ్యే హెర్నియా ఆపరేషన్ జరిగిందని, కొట్టవద్దని కాళ్లపై పడి బ్రతిమిలాడినా కూడా కనికరించ లేదనీ బాధితుల్లో ఒకరు తెలిపారు.దీంతో బుధవారం కుటుంబ సభ్యులు ఎస్ ఐ ను వెంటనే సస్పెండ్ చేయాలని పెట్రోలు బాటిళ్లు పట్టుకుని రోడ్డుపై బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న పాల్వంచ డీఎస్పీ సతీష్, అశ్వారావుపేట సి ఐ నాగరాజు ధర్నా చేస్తున్న వారితో మాట్లాడి వ్రాతపూర్వకంగా సి ఐ కు ఫిర్యాదు చేయాలని, అక్కడ కూడా మీకు న్యాయం జరుగలేదని భావిస్తే స్వయంగా నేనే దర్యాప్తు చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.



## అప్పారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం

**టీ మీడియా, ఏప్రిల్ 15 ,అప్పారావుపేట :** జనవరి 21వ తేదీ నుండి వార్షిక మెయింటెనెన్స్ కొరకు పామ్ ఆయిల్ గెలలు అప్పారావుపేట ఫ్యాక్టరీలో స్వీకరించబడ లేదు. రెండు టన్నులకు పైన గెలలను ఇప్పటి వరకు అశ్వారావుపేట ఫ్యాక్టరీకి తరలించారు. అప్పారావుపేట ఫ్యాక్టరీ మెయింటెనెన్స్ పూర్తయి ఎప్రిల్ 16వ తేదీ గురువారం నుండి యధావిధిగా పామ్ ఆయిల్ గెలలు అప్పారావుపేట ఫ్యాక్టరీలో దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, రైతులు పామ్ ఆయిల్ గెలలు ఫ్యాక్టరీకి తరలించి ఫ్యాక్టరీ, రైతుల అభివృద్ధికి సహకరించాలని అప్పారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్, అశ్వారావుపేట ఫ్యాక్టరీ డిప్యూటీ మేనేజర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డివిజనల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## జావీద్ మృతి పట్ల హాఫీజ్దీన్ సంతాపం.

**టీ మీడియా, ఏప్రిల్ 15,కూసుమంచి:**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిపిసిసి సభ్యులు జావీద్ మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీజుద్దీన్ బుధవారం తన ప్రగాఢ సంతాపం తెలిపారు. జావీదు క్రమశిక్షణ నిజాయితీ నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.జావీద్ మృతితో పార్టీగా మంచి నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. జావిద్ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి, మృతి పట్ల ఆఫీసుద్దీన్ సంతాపం వ్యక్తం చేశారు.

# మానవత్వమే అసలైన భక్తి



**-అబ్దుల్ రెహమాన్**

**టీ మీడియా, ఏప్రిల్ 15 , రుద్రంపూర్ :** మానవత్వమే అసలైన భక్తి అని, మతాల పేరుతో విభేదాలు సృష్టించుకోవద్దని అబ్దుల్ రెహమాన్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్ షాప్‌లో బుధవారం ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వర్క్ షాప్ హెచ్.ఓ.డి జే. క్రిస్టఫర్ నాయకత్వంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి.సత్తార్ పాషా అధ్యక్షతన ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన వక్త మాట్లాడుతూ.. పవిత్ర ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిందని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉండి, ఫిత్రా, జకాత్ ద్వారా పేదవారికి దానధర్మాలు చేస్తారని చెప్పారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన ఈ మాసం ప్రత్యేకతలు అన్నారు.ఏరియా ఇన్‌చార్జి జీఎం ఎం.నరసింహారావు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. “మనమంతా బాగుండాలి” అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కట్టుబడి పని చేయాలని కోరారు. అబ్దుల్ బాసిత్, రజాక్ తదితరులు రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించారు. తల్లిదండ్రులకు గౌరవం, పొరుగువారితో సత్సంబంధాలు, మానవతా విలువలు పాటించడం ద్వారానే నిజమైన భక్తి సాధ్యమని పేర్కొన్నారు.ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య మాట్లాడుతూ.. వర్క్ షాప్‌లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఉద్యోగులు కలిసి దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలను ఐక్యతతో నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం కార్మికులు అందరికీ షీర్ ఖుర్మా (సేమియా పాయసం) పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టి జి.ఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం (ఈ డ ఎం) సూర్యనారాయణ రాజు, డీజీఎం పర్సనల్ జి.వి. మోహన్ రావు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, నాయకులు, అప్రెంటీసులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఏప్రిల్ 15 , ఇల్లెందు:** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఐసిడిఎస్ భవన్ లో బుధవారం అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలకు పోషక ఆహారం అందించడంలో మంచి గుణాలు అలవర్చడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమైనదన్నారు. పిల్లలకు గర్భిణీలకు పోషకాహారం అందించడం ప్రతి పని పారదర్శకంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించడం శుభ పరిణామన్నారు.ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలని బలోపేతం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పిల్లవాడు బడిబాట పట్టాలన్న దానికి మూల కారణం అంగన్వాడీ టీచర్లు అని కొనియాడారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు అన్ని కుడా ప్రజా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని త్వరితగతిన వారి సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతాయనీ తెలిపారు. గర్భిణీలకు పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందించి పారదర్శకత పాటించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.పంపిణీ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపాలిటి చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, ఇల్లందు మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు మున్సిపాలిటి కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, మిట్టపల్లి సర్పంచ్ గుగులోతు నాగార్జున్, నాయకులు బోళ్ళ సూర్యం, తాటి భిక్షం, స్థానిక ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు మెంబర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో గందరగోళం.

**రైతులకు తీవ్ర నష్టం**



**టీ మీడియా ,ఏప్రిల్ 15 ,కొణిజర్ల:** మండల పరిధిలో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు, కొనుగోలు విధానాలు రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయని రైతులు మండిపడుతున్నారు. ముఖ్యంగా ఒక్క ఎకరానికి కేవలం 26 క్వింటాళ్ల వరకే కొనుగోలు చేయడం వల్ల మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.స్థానిక సొసైటీ వద్ద రైతులు రోజులు తరబడి తమ మొక్కజొన్నను తీసుకువచ్చి నిల్వ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో కొనుగోలు జరగడం లేదు. కాటాలు అయిన మొక్కజొన్న లోడ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.రైతులే స్వయంగా బస్తా కి పది రూపాయలు చొప్పున లారీలకు ఇస్తామని మాట్లాడుకొని పెట్టుకోవాల్సిన దుస్థితి దాపరించింది. పెట్టుకోమంటూ సొసైటీ వర్క్ సూచిస్తున్నారు) మరల అక్కడ అన్లోడింగ్ కావాలంటే అది కాదనంగా చెల్లించాల్సి వస్తున్నాను రైతులు ఆవేదనా చెందుతున్నారు. వర్షాలు పడే అవకాశాలు ఉండటంతో నిల్వలో ఉన్న మొక్కజొన్న పాడైపోతుందనే భయం వారిలో నెలకొంది.ఇక అధికారులు మాత్రం సరైన సమాధానం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, తగిన సిబ్బంది లేకపోవడం కూడా సమస్యలను మరింత పెంచుతున్నాయి.ప్రభుత్వం రైతులకు మద్దతుగా ఉండాల్సిన సమయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పూర్తి స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టి, పరిమితిని ఎత్తివేసి, లారీలను సమకూర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితులు కొనసాగితే రైతులు పెద్ద ఎత్తున నష్టపోతారని , ఆందోళనలకు దిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



## 48వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో  చీరల పంపిణీ

**టి మీడియా,ఏప్రిల్ 15, ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని  48 డివిజన్లో బుధవారం డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాంతంలో లాంచనంగా ప్రారంభించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అంబేద్కర్ నగర్ ప్రాంతంలోని మహిళలు తమ ఓటర్ గుర్తింపు పత్రంను  మెప్మా మరియు అంగన్వాడి సిబ్బందికి అందించి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ చీరలను తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను వారికి అందించడమే ప్రజాప్రతినిధిగా మా బాధ్యత అని అదే దిశగా ప్రతి సంక్షేమ పథకం  ప్రజలకు చేరే విధంగా అహర్నిశలు మేము కృషి చేస్తుంటామని పార్టీలకతీతంగా ప్రోటోకాల్ పాటిస్తూ డివిజన్ కార్పొరేటర్ గా రాష్ట్ర ప్రభుత్వ పథకాన్ని ప్రజలకు అందించే క్రమంలో మాకు అవకాశం ఇచ్చి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి కార్పొరేషన్ మేయర్ నీరజా గారికి, కమిషనర్ గారికి, మెప్మా సీ.ఈ.వో  మేడం  గారికి మరియు సిబ్బందికి ఈ వేదిక ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారులి.ఈ పంపిణీ కార్యక్రమంలో నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, కునుపూరి మహేష్, రవీందర్, మస్తాన్, ఆర్టీసీ బాబు, లింగా రెడ్డి, అంగన్వాడి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టు రైతులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం

**టీ.మీడియా,ఏప్రిల్15,చింతూరు:**చింతూరులోని టిడిఏలో బుధవారం జరిగే గ్రీవెన్స్ కి విచ్చేసిన పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పట్టు రైతులతో ప్రత్యేకఎ సమావేశం నిర్వహించి పట్టు పరిశ్రమ రైతులు సమస్యలు, వారికి రావాల్సిన బకాయిల గురించి సుమారుగా 30 నిమిషాలు పాటు అడిగి తెలుసుకున్నారని కొక్కెరపాటి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టు పారిశ్రమ రైతులు కు రావలసి  బకాయిలు చెల్లిస్తామని అదేవిధంగా కోటి నలభై లక్షలు కూలి వేతనం గురించి పట్టు పారిశ్రామికు సంబంధించి అడిషనల్ డైరెక్టర్ తో కలెక్టర్ స్వయంగా చరవాణి (ఫోన్ లో) మాట్లాడి బకాయిల గురించి అడిగి తెలుసుకుని తక్షణమే పట్టు పారిశ్రమ రైతులు, కూలీల బకాయిలు ఇతర చెల్లింపులు 1.47 లక్షలు విడుదల చేసే విధంగా అడిషనల్ డైరెక్టర్ తో మాట్లాడారు .అదేవిధంగా 3.80 లక్షలు పైచిలుకు పట్టు కాయలని చత్తీస్గడ్ రాష్ట్రం లో పట్టు కాయలు కొనే కాంట్రాక్టర్లను సమాచారం అందించామని వారిని పిలిపించి తక్షణమే వాటిని వేలం పాట పెట్టి ఆ డబ్బులు చెల్లిస్తామని భవిష్యత్తులో ఏటువంటి సమస్య ఎదురుగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో స్వయంగా మాట్లాడి సమస్య తావు లేకుండా కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ  సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పట్టు రైతులు ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు, కూలీలు పట్టు చీర కట్టు ట్రైనర్లు ప్రయివేట్ గ్రానైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జావీద్ మృతి

పార్టీ శోఖసంద్రంలో మునిగిపోయింది. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అనేక రకాలుగా తన శాయశక్తుల పనిచేసిన జావేద్ రోడ్డు ప్రమాదాల మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జావిద్ నివాసానికి చేరుకుంటున్నారు.

**దిగ్భాంతి వ్యక్తం చేసిన ముగ్గురు మంత్రులు**

మహ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం పట్ల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. మరణ వార్త తెలిసిన వెంటనే ఉన్నపలంగా పర్యటనలు మొత్తం రద్దు చేసుకొని జావిద్ నివాసానికి బయలుదేరారు.

# అటెండర్ 'అప్-డేట్' అయ్యాడు..

**-బ్యాంకును 'అవుట్-డేట్' చేశాడు!**

**టి మీడియా,ఏప్రిల్ 15, దేవరకొండ:**అతను ఓ బ్యాంకులో కాంట్రాక్టు ఉద్యోగి. ఈజీ మనీ కోసం అలవాటు పడ్డాడు. ఎలాగైనా భారీగా సంపాదించాలనుకున్నాడు. పథకం వేశాడు. తాను పని చేసే బ్యాంకునే బురిడీ కొట్టించాడు. 2.65 కోట్ల రూపాయలు స్వాహా చేశారు. ఆ బ్యాంకు ఉద్యోగి.. బ్యాంకును ఎలా బురిడీ కొట్టించాడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..నల్లగొండ జిల్లా దేవరకొండలో ఎస్ బి ఐ బ్యాంకు ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తోంది. దేవరకొండకు చెందిన చక్రపాణి డిగ్రీ చదివాడు.ఎస్ బి ఐ దేవరకొండ బ్రాంచ్‌లో కాంట్రాక్ట్ విధానంపై అటెండర్‌గా మూడేళ్లుగా పనిచేస్తున్నాడు. బ్యాంక్ సిబ్బందితో సఖ్యతగా మెలిగి చక్రపాణికి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండడంతో సిబ్బంది పనులు చెప్పేవారు. కేవైసీ అప్‌డేట్ తదితరాల పనులను తమ ఐడీలతో బ్యాంకు సిబ్బంది చక్రపాణితో చేయించేవారు. ఇందుకోసం బ్యాంకు ఉద్యోగుల కంప్యూటర్లలో ఐడీ, పాస్ వర్డ్ ద్వారా లాగిన్ అయ్యేవాడు.ఎలాగైనా బ్యాంకును బురిడీ కొట్టించి కోట్లు సంపాదించాలనుకున్నాడు. సుదీర్ఘకాలం ఎలాంటి లావాదేవీలు నిర్వహించకుండా స్తబ్దుగా మొబైల్ నెంబర్ లేని బ్యాంకు ఖాతాలపై అతని కన్నుపడింది. బ్యాంకు సిబ్బంది భోజనానికి వెళ్లిన సమయంలో వారి కంప్యూటర్లలో ఐడీ, పాస్ వర్డ్ ద్వారా లాగిన్ అయి ఇతర జిల్లాల్లోని ఎస్బీఐ శాఖల్లో స్తబ్దుగా, ఫోన్ నంబర్ లేని ఖాతాల వివరాలు సేకరించాడు.చక్రపాణి ఆ ఖాతాల కేవైసీ కోసం అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి తన ఫోన్ నెంబర్‌ను అప్‌డేట్ చేశాడు. నెట్ బ్యాంకింగ్ ద్వారా హైదరాబాద్, వరంగల్ శాఖలలోని కొందరి ఖాతాల నుండి డబ్బును తన మిత్రుల ఖాతాల్లోకి బదిలీ చేసేవాడు. తర్వాత వారి నుంచి తన ఖాతాకు బదిలీ చేయించుకునేవాడు. ఇలా పలువురి ఖాతాదారుల నుంచి రూ.2.65 కోట్లు స్వాహా చేశాడు. ఈ క్రమంలో హైదరాబాద్ ఎస్‌బీఐ శాఖకు చెందిన ఓ కస్టమర్ ఖాతా నుంచి నగదు బదిలీ చేయగా,మెసేజ్ రావడంతో ఖాతాదారుడు బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అప్రమత్తమై బ్యాంకు అధికారులు 'తీగ లాగితే డొంక కదిలినట్లు' దేవరకొండ ఎస్బీఐ బ్రాంచి నుంచి ఆపరేటింగ్ చేస్తూ స్వాహా అయినట్లు గుర్తించడంతో చక్రపాణి మోసం బయట పడింది.బ్యాంక్ అధికారులు క్రపాణి బ్యాంకు ఖాతాను పరిశీలించగా.. హైదరాబాద్, వరంగల్,




వివిధ శాఖలకు చెందిన పలువురి ఖాతాదారుల నుంచి రూ.2.65 కోట్లు బదిలీ చేసినట్లు తేలింది. అతడి స్నేహితుడి ఖాతాలో రూ.89 లక్షలు ఉండటంతో దాన్ని ఫ్రీజ్ చేశారు. ఈ ఘటనపై బ్యాంకు మేనేజర్ ఫణీంద్ర ఇచ్చిన ఫిర్యాదుతో దేవరకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు ఉద్యోగి చక్రపాణి పరారీలో ఉన్నాడని పోలీసులు చెబుతున్నారు.

# పంచాయతీ సేవలు సక్రమంగా అందాలి

**జిల్లా స్వర్ణ పంచాయతీ**

**అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్**

**టీ.మీడియా,ఏప్రిల్15,చింతూరు:**ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించడానికి స్వర్ణ గ్రామ పంచాయతీ వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని, గిరిజన ప్రాంత ఆ లక్ష్యం నెరవేరాలంటే గ్రామ సచివాలయం సిబ్బంది నిబద్ధతో పనిచేయాలని జిల్లా స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన శ్రీనివాస విశ్వనాథ్ ప్రజలకు అందుతున్న సేవల పురోగతిపై ఆరాతీసి సమీక్షా నిర్వహించారు. సందర్భంగా మనమిత్ర యాప్ ద్వారా అందుతున్న సేవలపై గిరిజనులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం మిస్సింగ్ డేటా, సిటిజెన్ ఈ.కె.వై.సి, పాఠశాలలు తనిఖీ, సిబ్బంది హాజరు తదితర అంశాలుపై సమీక్షా నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేసారు.  జలధార కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు అధికారులు, త్రాగునీటి సంఘాల సభ్యుల సమాన్వయంతో పోలవరం జిల్లాలో జలధార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన, మండల స్థాయిలో ఎంపీడీఓ అధ్యక్షతన అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పడిందని, భూగర్భ జలాలు పెంచే విదంగా వందరోజులు ప్రణాళికలో భాగంగా గ్రామాలలో ఇంజనీరింగ్ అధికారులు, నీటి సంఘ సభ్యులు పనులు గుర్తించి కలెక్టర్ ఆమోదనికి పంపాలని సూచించారు. దీనికోసం వందరోజులు ప్రణాళిక అమలు కోసం ప్రభుత్వం జిఓ 10 విడుదల చేసిందని అన్నారు. దానిలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు పనులు గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు గుర్తించిన పనులు ఆమోదం, ఏప్రిల్ 21 నుంచి 09 జులై అంటే 80 రోజులలో ఆమోదించిన పనులను గ్రామాలలో అధికారులు పనులు చేపట్టి వర్షాకాలం ముందు పూర్తి చేసి



భూగర్భ జలాలను పెంచాలని అన్నారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు ప్రతి నీటిబొట్టును వినియోగంలోకి తీసుకురావాలని దానిలో భాగంగా చెరువులు, కాలువలు పునరుద్ధరణ తదితర పనులు చేపట్టానున్నామని జిల్లా స్వర్ణ గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జి.మోహన్, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**టి మీడియా, ఏప్రిల్ 15, అశ్వారావుపేట :**లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,మున్సిపల్ ఎ ా ల క ్ వ ం ం డ ్ లి సభ్యులు,అధికారులు,విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు.కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, "అరైవ్ ఎలైవ్" కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని తెలిపారు.ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ,ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ఎస్పీ రోహిత్ రాజు,మున్సిపల్ చైర్మన్ శశికళ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి,వాటి



ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు,ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ,వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సై యాయాతి రాజు,అదనపు ఎస్ఐ అఖిల,ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు,సర్పంచులు, ఉప సర్పంచులు,అంగన్వాడి కార్యకర్తలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### ఏపీయూడబ్ల్యూజే కలెక్టర్ కు వినతి ..

**టీ.మీడియా,ఏప్రిల్15,చింతూరు:**పోలవరం ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిసి, చింతూరు ఐటిడిఎలో నిర్వహించిన గ్రీవెన్స్‌లోజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుండటంతో తమ విధుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించాలని కోరారు.అదేవిధంగా, వెటరన్ జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా పరిధిలో ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రాజధాని హెడ్‌క్వార్టర్‌కు మాత్రమే పరిమితమైన ఈ సౌకర్యం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం.డి సౌకత్ అలీ , కమిటీ సభ్యులు ఈశ్వరాచారీ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి కె .జీవన్ , సభ్యులు భాస్కరా చారి, చింతూరు వార్త రిపోర్టర్ జానీ,బెజవాడ నరేష్,రియాజ్,సుధాకర్, పాల్గొన్నారు.



## మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గా కనకం జనార్దన్

### అభినందించిన గుండాల కృష్ణ

**టి మీడియా, ఏప్రిల్ 15 ,ఖమ్మం** :మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షులు గా కనకం జనార్దన్ నియమితులయ్యారు.ఈ మేరకు సంఘం కార్యాలయంలో బుదవారం జరిగిన సొసైటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.అనంతరం నూతన అధ్యక్షులతో పాటు మాజీ అధ్యక్షులు మేకల బిక్షమయ్యను సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో సొసైటీ ద్వారా కులస్తులకు మరింత సేవ చేయాలని పేర్కొన్నారు.మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం లో సౌకర్యాలు మెరుగు పరచాలని అన్నారు.బహుజనుల ను కలుపుకొని రాజ్యాధికారం దిశగా పయనించాలని,దీనికి నూతన అధ్యక్షులు పూనుకోవాలన్నారు.మున్నూరు కాపు ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ ట్రెజర ర్ పొన్నం వెంకటేశ్వర్లు,బాద్యులుములగుండ్ల శ్రీహరి,ఆకుల గాంధీ,కనిశెట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక గోడ పోస్టరు ఆవిష్కరణ

**టీ మీడియా..,ఏప్రిల్ 15, కూసుమంచి:**అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల గోడ పత్రికను రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. అగ్నిమాపక



శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగనున్నాయి. వేసవికాలం అయినందున అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉన్నందున ఆ శాఖ అధికారులు ప్రజల్లో అగ్ని ప్రమాద నివారణపై అవగాహన కల్పిస్తున్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జూకూరి గోపాల్ రావు బజ్జూరి వెంకటరెడ్డి చాట్ల పరశురా తదితరులు అగ్నిమాపక శాఖ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

# పురోగతి లేని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

### నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే పాయం ఫైర్

**టీ మీడియా, ఏప్రిల్ 15 , బూర్గంపహాడ్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి పురోగతి లేదని ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అధికారుల్లో నిర్లక్ష్యం, అలసత్వం కనిపిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారంర బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక వాసవీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయి ఏడు మండలాల హౌసింగ్ డీఈ, ఏఈలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడు మండలాల్లో 8,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అంతేకాకుండా ఎస్టీ కోటా కింద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో మరో 1,000 ఇళ్లు మంజూరు చేశామన్నారు. అయితే ఫిబ్రవరి 18న సమీక్ష సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని అయితే అప్పటికీ ఇప్పటికీ తాజాగా జరిగిన సమీక్షా సమావేశంలో అధికారుల పనితీరులో ఎలాంటి పురోగతి లేదని మండిపడ్డారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయడంలో ఇతరత్రా సమస్యలను పరిష్కరించడంలో సంబందిత శాఖల అధికారులు



కొన్నిచోట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. ఇంట్లో ఉంటే పనులు ఎలా పూర్తవుతాయని ఇది మంచి పద్ధతి కాదని.. గ్రామాల్లో ఫీల్డ్ వర్క్ చేసి లబ్దిదారులు. త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకునేలా చూడాలని హౌసింగ్ డీఈతో పాటు ఏఈలు, ఇతరశాఖల అధికారులను ఎమ్మెల్యే మందలించారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తిచేయకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.గతంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మే నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.వానాకాలం వస్తే ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగే పరిస్థితి ఉండదని అధికారులు తమ తమ మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని, లబ్దిదారులకు ఎలాంటి అడ్డంకులు తలెత్తకుండా చూడాలని, బిల్లులు సైతం సకాలంలో మంజూరయ్యేలా చూడాలన్నారు. శాఖాపరంగా అధికారుల పనితీరును గమనిస్తుంటానని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ డీఈ సచైరామ్, బూర్గంపహాడ్ ఎంపీడీఓ జమలారెడ్డి, తాసీల్దార్ జేఆర్కే ప్రసాద్, ఏడు మండలాల తాసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఈలు ఉదయకిరణ్, పావని, శ్రావణి, రాజేశ్ పాల్గొన్నారు.

# కనికరించని ఐటీసీ యాజమాన్యం

### ఐటీసీ తీరుపై జేఏసీ మండిపాటు

**టీ మీడియా, ఏప్రిల్ 15 , బూర్గంపహాడ్ :** మండుటెండను సైతం తట్టుకుని కార్మికులు దీక్షలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యం కనికరం చూపడం లేదని, కార్మిక సమస్యలకు న్యాయం జరగాలని కాంట్రాక్టు కార్మిక సంఘం జేఏసీ రిలే దీక్షలతో పోరాటం చేస్తుంటే యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎస్కే యాకూబ్‌పాషా, బల్లెం నాగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం 21వ రోజుకు దీక్షలు చేరుకోవడంతో దీక్షల్లో కడారి జయరాం, పుట్టి విజయరాజు, ముమ్మడి శ్రీనివాసరావు, జంపన హరిబాబు పాల్గొన్నారు. దీక్షల్లో కార్మికులకు ఉపాధ్యక్షులు చట్టు ఆంజనేయులు, ఆకిని సర్వేశ్వరరావు పూలమాల వేసి పోరాటానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల 14వ వేతన ఒప్పందంలో కార్మికులకు న్యాయం జరగాలని పోరాటం చేస్తున్నామని, ఈ




పోరాటానికి ప్రతి కాంట్రాక్టు కార్మికుడు కలిసి రావాలన్నారు.21 రోజులుగా దీక్షలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యం కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తుందని, మొద్దునిద్ర పోతుందని, జేఏసీ నాయకులను చర్చలకు పిలవకుండా కాలయాపన చేస్తుందని, యాజమాన్యం కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని రానున్న రోజుల్లో పోరాటం తీవ్రతరం చేయడంతో పాటు సమ్మె చేపట్టి యాజమాన్యం దిగొచ్చేలా చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు మర్రి వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, సూరిశెట్టి జగదీష్, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**టీ మీడియా..,ఏప్రిల్ 15, కల్లూరు**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత గ్రామ నారాయణపురంలో సుమారు 2.75 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం బుధవారం రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. నారాయణపురం, కొర్లగూడెం, పేరువంచ, ముగ్గ వెంకటాపురం గ్రామాలలో వోల్టేజ్ నివారించడం కోసం 2.75 కోట్లు అంచనాలతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్, కలెక్టర్ అనుదీప్, సిపి సునీల్ దత్, విద్యుత్ శాఖ సీఎండి కే.వరుణ్ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస చారి, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మెన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ సేలం కోటేశ్వరి, పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.